
తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, ఫిబ్రవరి 3, 2025 | సంపుటి-1 సంచిక-53 పేజీలు - 11
The Largest Readers Local Digital



- అలంకరణకు నోచుకోని అమ్మవారు
- బ్యాంక్ లాకర్లకే పరిమితం చేశారా ?
- నగల దాత జగ్గారెడ్డి పేరు కనుమరుగు చేస్తున్న అధికారులు
- గతంలో కిలోన్నర బంగారు ఆభరణాల బహుకరణ
- ఆభరణాల భద్రతపై భక్తుల అనుమానాలు ?
- దేవాదాయ శాఖ అధికారుల తీరుపై విమర్శలు

# వనదుర్గమ్మ నగల జాడెక్కడ?

## ఉత్సవ వేళల్లో కనిపించని వైనం




ఏడుపాయల వనదుర్గమ్మ ఆభరణాల దర్శనం భక్తులకు ఇక కనిపించదా అంటే అవుననే సమాధానం అధికారుల చర్యల ద్వారా తెలుస్తోంది.. జాతరలో, ముఖ్యమైన పండగ వేళల్లో.. మంత్రులు, ముఖ్యమంత్రులు దర్శనానికి వచ్చే సమయంలో అమ్మవారిని బంగారు ఆభరణాలతో అలంకరించాల్సిన దేవాదాయ శాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు.. భక్తులు భక్తితో చేయించిన నగలను, ఆభరణాలను అమ్మవారికి అలంకరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ భద్రత కారణంగా వేయడం లేదనే కుంటిసాకు చెబుతున్నారు.. ప్రతీరోజు కాకుండా ముఖ్యమైన పండగలు, జాతర సమయంలో కూడా అమ్మవారు నగలను అలంక రించుకునే పరిస్థితి లేకుండా పోయింది.. గతంలో ప్రభుత్వ విప్‌గా ఉన్న ప్రస్తుత టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి చేయించిన దాదాపు కిలోన్నర నగలు భక్తులకు కనుమరుగవుతున్నాయి.. అంతేగాకుండా దాతగా జగ్గారెడ్డి పేరు సైతం మరుగునపడుతోందని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు.. అమ్మవారి నగల జాడపై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం.

(పాపన్నపేట-సిరిన్యూస్)

3

## పెద్దల రణానికి ఏర్పాట్లు షురూ



- నేటి నుంచి ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం
- కరీంనగర్ కలెక్టరేట్‌లో పూర్తయిన ఏర్పాట్లు
- జోరందుకుంటున్న ఎన్నికల వేడి

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి సోమవారం నుంచి ఈ నెల 10 వరకు కరీంనగర్ కలెక్టరేట్‌లో నామినేషన్లు స్వీకరించనున్నారు. ఎన్నికలకు సంబంధించి కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు. పోటీ చేసే వారు కరీంనగర్‌లోనే నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది.

-(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

వివరాలు 2 లో

## కంపు కొడుతున్న ప్రభుత్వ కార్యాలయాలు!



- పందుల స్వైర విహారం.. చోద్యం చూస్తున్న అధికారగణం
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు
- కొడిపల్లిలో ప్రభుత్వ కార్యాలయాల్లోదుస్థితి

4

## స్వయం ఉపాధిని పెంచుకోవాలి

గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగాలి



- ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని మరింతగా ఉపయోగించుకోవాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి
- మహిళా సంఘాల స్టాల్స్ ఏర్పాటు.. పరిశీలించిన కలెక్టర్
- ఉత్పత్తుల మార్కెటింగ్‌కు తగినంత అవకాశాలను కల్పించాలని అధికారులకు సూచన

6



## గులాబీ పార్టీలో.. గందరగోళం!

రామాయంపేటలో పార్టీని వీడుతున్న నేతలు

- అయోమయంలో కార్యకర్తలు
- త్వరలో భారీ వలసలు తప్పవా ?
- పట్టించుకోని నియోజకవర్గ నేతలు

2

## నాపైన ఎన్ని విమర్శలు చేసినా లెక్క చెయ్యను

- మందకృష్ణ మాలలకు వ్యతిరేకంగా కాదు
- మోడీకి వ్యతిరేకంగా దప్పుకొట్టాలి : ఎమ్మెల్యే వివేక్

7






## ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్

- ఎన్నికలని కొత్త డ్రామాలు
- రైతు భరోసా టకీటకీ లేదు..టికీటికీ లేదు
- శ్రీ ఎల్లమ్మ తల్లి కృపాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

6



# పెద్దల రణానికి ఏర్పాట్లు షురూ



- నేటి నుంచి ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం
- కరీంనగర్ కలెక్టరేట్‌లో పూర్తయిన ఏర్పాట్లు
- జోరందుకుంటున్న ఎన్నికల వేడి

**మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి సోమవారం నుంచి ఈ నెల 10 వరకు కరీంనగర్ కలెక్టరేట్‌లో నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించిన నోటిఫికేషన్ అధికారికంగా సోమవారం వెలువడనుంది. ఎన్నికలకు సంబంధించి కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు. పోటీ చేసే వారు కరీంనగర్‌లోనే నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. కలెక్టరేట్ ఆవరణలో ఉన్నతాధికారులు, సిబ్బంది సేవల్ని ఇందుకోసం వినియోగించనున్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ప్రచారం సహా వాహన అనుమతులు ఎక్కడికక్కడే ఆర్డీవోల వద్ద తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.**

-(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

### తుది జాబితా సిద్ధం

ఈ నెల 27న జరగనున్న పోలింగ్‌కు సంబంధించి ఓటరు తుది జాబితాను సిద్ధం చేశారు. మొత్తం 3,58,614ల మంది పట్టభద్ర ఓటర్లు.. 28,672 మంది ఉపాధ్యాయుల ఓటర్లు ఉన్నారు. 15 జిల్లాల పరిధిలో ఉన్న 499 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా సిబ్బందికి శిక్షణ అందిస్తున్నారు.

### ఏర్పాట్లలో అధికార గణం..

మెదక్-కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గ స్థానాలకు ఎన్నికల ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించారు. ఇటీవలే ఎన్నికల సంఘం తుది ఓటరు జాబితాను ప్రకటించింది. మరోవైపు ఓటర్ల సంఖ్య ఆధారంగా పోలింగ్ కేంద్రాల జాబితాలను ప్రకటించింది. తాజాగా షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎన్నికల హడావిడి మొదలైంది.

### పెరిగిన ఓటర్లు..

2019 ఎన్నికలతో పోలిస్తే నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్-మెదక్ పట్టభద్రుల నియోజకవర్గంలో గత ఎన్నికల్లో పట్టభద్రుల స్థానానికి 1.96 లక్షల మంది ఓటర్లు ఉండగా ప్రస్తుతం 3,58,614 మంది ఓటర్లుగా నమోదయ్యారు. గతంలో 313 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రస్తుతం 499 పోలింగ్ కేంద్రాలు అవసరమని గుర్తించారు.


ఆదిలాబాద్-నిజామాబాద్-కరీంనగర్-మెదక్ ఉపాధ్యాయ నియోజకవర్గానికిఉపాధ్యాయులు గత ఎన్నికల్లో 19,403 మంది నమోదు కాగా ఈ సారి 28,672మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. గతంలో 250 పోలింగ్ కేంద్రాలకు ఈ సారి 274 కేంద్రాలు అవసరంగా అధికారులు గుర్తించారు.

### రాజుకోనున్న ఎన్నికల వేడి

ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల స్థానానికి తమ అభ్యర్థిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందర్‌ను ప్రకటించింది. విపక్ష పార్టీలైన బీఆర్ ఎస్, బీజేపీలు తమ అభ్యర్థిని ఖరారు చేయాల్సి ఉంది. అధికార కాంగ్రెస్ నుంచి తనకు టికెట్ వస్తుందన్న ఆశాభావంతో ఉన్న నరేందర్‌రెడ్డి గత ఆగస్టు నుంచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన నియోజకవర్గ పరిధిలోని ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి, ఇతరులకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చినా ఈ సారి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలవాలన్న తపనతో ఆయన తన ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఓటర్ల మద్దతు కూడబెట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసిన ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధికారికంగా టికెట్ ప్రకటించడం కలిసివచ్చే అంశం. ఇక విపక్ష పార్టీలు త్వరలో తమ అభ్యర్థులను ఖరారు చేయనుండటంతో ఎన్నికల వేడి రాజుకోనుంది.

# గులాబీ పార్టీలో.. గందరగోళం!

## రామాయంపేటలో పార్టీని వీడుతున్న నేతలు




- అయోమయంలో కార్యకర్తలు
- త్వరలో భారీ వలసలు తప్పవా ?
- పట్టించుకోని నియోజకవర్గ నేతలు

**ఉద్యమ పార్టీగా పేరొంది దశాబ్దం పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి నాయకులు, కార్యకర్తలు షాక్ ఇస్తున్నారు. రాష్ట్ర ఉద్యమం నుండి బీఆర్ఎస్‌కు అండగా నిలిచిన ఉమ్మడి రామాయంపేట మండల బీఆర్ఎస్ పార్టీలో అయోమయం నెలకొంది. ఆ పార్టీ ముఖ్య నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తుండడంతో కార్యకర్తలు గందరగోళానికి గురవుతున్నారు.**

**రామాయంపేట, జనవరి 2(సిరి న్యూస్):** రాష్ట్రంలో అధికారం కోల్పోవడం, మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో తమను పట్టించుకునే వారు కరువయ్యారని వాపోతున్నారు. నియోజకవర్గానికి చెందిన ముఖ్య నేతలు మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను, ఇతరత్రా కార్యక్రమాలకు ఎవరికి వారే పరామర్శలు చేస్తుండడంతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు తమకు సరియైన నాయకత్వం లేకుండా పోతుందని వాపోతున్నారు. ఇలావుండగా తాజాగా రామాయంపేటకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం నాడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. త్వరలో రామాయంపేటలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి రామాయంపేట, నిజాంపేట మండలాల నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలను చేర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతుండడంతో బీఆర్ఎస్ పార్టీలో టెన్షన్ మొదలైంది. ఉమ్మడి రామాయంపేట మండలం బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. బీఆర్ఎస్ నేతలు పార్టీని వీడిపోతుండడం, పార్టీలో మనుగడ కష్టసాధ్యమనే సంకేతాలను బహిరంగంగానే కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో అధికార పార్టీ నాయకులతో ఎదురీడలేక పోతున్నామని వాపోతున్నట్లు సమాచారం. నియోజకవర్గంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పటిష్టంగా ఉండి ఎప్పటికప్పుడు ప్రజలకు అన్యాయం జరిగితే అధికార పార్టీని నిలదీస్తేనే తమకు ప్రజల్లో గుర్తింపు ఉంటుందని కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు.

ఏడుపాయల వనదుర్గమ్మ ఆభరణాల దర్శనం భక్తులకు ఇక కనిపించదా అంటే అవుననే సమాధానం అధికారుల చర్యల ద్వారా తెలుస్తోంది.. జాతరలో, ముఖ్యమైన పండగ వేళల్లో.. మంత్రులు, ముఖ్యమంత్రులు దర్శనానికి వచ్చే సమయంలో అమ్మవారిని బంగారు ఆభరణాలతో అలంకరించాల్సిన దేవాదాయ శాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు.. భక్తులు భక్తితో చేయించిన నగలను, ఆభరణాలను అమ్మవారికి అలంకరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ భద్రత కారణంగా వేయడం లేదనే కుంటిసాకు చెబుతున్నారు.. ప్రతీరోజు కాకుండా ముఖ్యమైన పండగలు, జాతర సమయంలో కూడా అమ్మవారు నగలను అలంకరించుకునే పరిస్థితి లేకుండా పోయింది.. గతంలో ప్రభుత్వ విప్‌గా ఉన్న ప్రస్తుత టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి చేయించిన దాదాపు కిలోన్నర నగలు భక్తులకు కనుమరుగవుతున్నాయి.. అంతేగాకుండా దాతగా జగ్గారెడ్డి పేరు సైతం మరుగునపడుతోందని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు.. అమ్మవారి నగల జాడపై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం.

(పాపన్నపేట-సిరిన్యూస్)





# వనదుర్గమ్మ నగల జాడెక్కడ?

## ఉత్సవ వేళల్లో కనిపించని వైనం

- అలంకరణకు నోచుకోని అమ్మవారు
- బ్యాంక్ లాకర్లకే పరిమితం చేశారా ?
- నగల దాత జగ్గారెడ్డి పేరు కనుమరుగు చేస్తున్న అధికారులు
- గతంలో కిలోన్నర బంగారు ఆభరణాల బహూకరణ
- ఆభరణాల భద్రతపై భక్తుల అనుమానాలు ?
- దేవాదాయ శాఖ అధికారుల తీరుపై విమర్శలు

తెలంగాణ రాష్ట్రంలోనే పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వనదుర్గ భవాని మాత అమ్మవారి నగల విషయంలో అయోమయం నెలకొంటుంది. భక్తులు, దాతలు చేయించిన ఆభరణాలను అమ్మవారికి అలంకరించకుండా గోప్యంగానే ఉంచడం పట్ల పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అసలు అమ్మవారి నగలను పవిత్రమైన పండగలప్పుడు, శరన్నవరాత్రి ఉత్సవాలలో, మాఘ మాసం శివరాత్రి జాతరలో ఎందుకు అమ్మవారికి అలంకరించడం లేదని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఏడుపాయల దుర్గమ్మకు ఎంతో భక్తితో కాంగ్రెస్ పార్టీ మాజీ విప్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కిలోన్నర బంగారు ఆభరణాలు చేయించారు. ఇందులో కిరీటం, కర్ణములు, మెడలో హారం మొక్కులో భాగంగా అమ్మవారికి చేయించారు. గతంలో ఆలయ కార్యనిర్వహణ అధికారులు ఉత్సవాల సందర్భంగా, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు విజయదశమి రోజు అమ్మవారికి బంగారు ఆభరణాలు అలంకరించి ముస్తాబు చేసేవారు. ప్రస్తుతం అమ్మవారికి ఆభరణాలు అలంకరించక పోవడంతో కోట్ల రూపాయల విలువచేసే బంగారు ఆభరణాల దాత జగ్గారెడ్డి పేరు కనుమరుగయ్యే అవకాశం ఉంది. అమ్మవారికి బహూకరించిన దాతలలో పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు తయారు చేయించి బహూకరించిన ఏకైక దాతగా జగ్గారెడ్డి పేరు తెచ్చుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడుపాయల శ్రీ వన దుర్గ భవాని మాత అమ్మవారిని దర్శించుకున్నప్పుడు వివిధ రకాల పూలతో అమ్మవారిని అలంకరించారు తప్ప అమ్మవారికి బంగారు ఆభరణాలు మాత్రం అలంకరించలేదు. అలాగే మాఘ అమావాస్య ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి బంగారు ఆభరణాలు అలంకరించక పోవడంతో భక్తుల నుండి విమర్శలు ఎదురయ్యాయి. అసలు బంగారు ఆభరణాలను బ్యాంకు లాకర్ కే పరిమితం చేశారా అనే సందేహం కలుగుతోంది. రానున్న మహా శివరాత్రి ఉత్సవాలకు బంగారు ఆభరణాలు అమ్మవారికి అలంకరిస్తారా లేక బ్యాంకులో లాకర్ కే పరిమితం చేస్తారా అనేది అధికారులే సమాధానం చెప్పాలి. అసలు అమ్మవారి నగలు భద్రంగానే ఉన్నాయా లేవా అనే సందేహాలు కూడా ఎదురవుతున్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన ఈవో అమ్మవారి బంగారాన్ని ఏకంగా తన ఇంటికే తరలించిన ఘటన పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో అసలు అమ్మవారి నగలు భద్రంగానే ఉన్నాయా? అమ్మవారికి ఎందుకు అలంకరించడం లేదు? అనే ప్రశ్నలు భక్తులు సంధిస్తున్నారు.

### భద్రత పేర అధికారుల డొల్లతనం..

ఏడుపాయల్లో అమ్మవారి నగలను అలంకరించే విషయంలో భద్రత ఇబ్బందిగా మారిందని దేవాదాయ శాఖ అధికారులు చెప్పడం వారి డొల్‌తన ానికి నిదర్శనం. ఏడుపాయల్లో జాతర సమయంలో భారీ బందోబస్తు పోలీసులు ఏర్పాటు చేస్తారు. అంతేగాకుండా పోలీస్ ఔట్ పోస్టు కూడా ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పండగలు, జాతర సమయంలో అమ్మవారికి బంగారు ఆభరణాలు ధరించకుండా కేవలం పూలతో అలంకరించి చేతులు దులుపుకుంటున్నారు. అసలు అమ్మవారి నగలు లాకర్‌లో భద్రంగా ఉన్నాయా అనే సందేహాలు కూడా భక్తులు వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ భద్రంగా ఉంటే అమ్మవారి నగలు లాకర్‌కే పరిమితం చేస్తారా అనే అనుమానం కలుగుతోంది. అంతేగాకుండా జవాబుదారీగా ఉండాల్సిన ఆలయ ఈవో బాధ్యతలను విస్మరించడంతో పాటు మాఘ అమావాస్యకు భక్తులు అమ్మవారికి సమర్పించిన కానుకలతో పాటు వివిధ బుకింగ్ ల విక్రయాల ద్వారా ఆలయానికి వచ్చిన ఆదాయాలను మీడియాకు తెలియపర్చాల్సి ఉన్నా అవేమీ పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మాఘ అమావాస్య జాతర రోజు సాయంత్రం విధులు ముగించుకొని ఇంటికి వెళ్ళడం పట్ల బాధ్యతారాహిత్యానికి నిదర్శనంగా నిలుస్తోందని పలువురు విమర్శిస్తున్నారు.



# కంపు కొడుతున్న ప్రభుత్వ కార్యాలయాలు!





- పందుల స్వైర విహారం.. చోద్యం చూస్తున్న అధికారగణం
- పేరుకు పోయిన ప్లాస్టిక్.. వెదజల్లుతున్న దుర్గంధం
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు
- కౌడిపల్లిలో ప్రభుత్వ కార్యాలయాల్లో దుస్థితి

**కౌడిపల్లి , ఫిబ్రవరి 2 (సిరి న్యూస్)** పరిశుభ్రత పచ్చదనం కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి డ్రై డే ఫ్రైడే పేరిట ప్రత్యేకంగా ఒక వారాన్ని పరిశుభ్రత కోసం కేటాయిస్తే అధికారులు మాత్రం తమకేమీ పట్టదన్నట్లు తమ పరిసరాలను గాలికి వదిలేశారు. మండల కేంద్రం కౌడిపల్లిలోని ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు చెత్తాచెదారం పేరుకొని ఈగలు, దోమలతో దుర్గంధం వెదజల్లుతుంది. ప్రతినిత్యం వివిధ పనుల మీద ఎంతో మంది ప్రజలు కౌడిపల్లిలో ప్రభుత్వ కార్యాలయాలకు విచ్చేస్తుంటారు. అయితే కార్యాలయాల దుర్వాసనలు వస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోవట్లేదు ఆదర్శంగా ఉండవలసిన ప్రభుత్వ కార్యాలయాలు అధికారుల పట్టింపు లేక ఈ దుస్థితికి చేరుకోవడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా, పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినప్పటికీ కౌడిపల్లి మండల అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు.

## పట్టించుకోని అధికారులు ..

పచ్చదనం పరిశుభ్రతతో పచ్చని మొక్కలతో ఆదర్శంగా ఉండే కార్యాలయాలు అధ్వానంగా మారాయి. అధికారులు కార్యాలయాల పరిసరాలను గాలికి వదిలేస్తున్నారు. నిత్యం కార్యాలయానికి వస్తున్నా..వారికి దుర్గంధం వెదజల్లుతున్నా కనీసం చర్యలు



తీసుకోక పోవడం శోచనీయం. కార్యాలయాల్లో పని నిమిత్తం వచ్చే ప్రజలు అధికారుల నిర్లక్ష్యానికి విస్తుపోతున్నారు. వారంలో ఒకరోజు సిబ్బందిని కేటాయించి మొక్కల సంరక్షణకు కేటాయిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కనీస సౌకర్యాలు కరువు ..

ప్రభుత్వ కార్యాలయాలకు వివిద పనుల మీద మండల వ్యాప్తంగా ప్రతినిత్యం ఎంతోమంది ప్రజలు విచ్చేస్తుంటారు. కనీసం పనులు పూర్తయ్యేంత వరకు వేచి చూద్దాం అంటే బయట కూర్చోడానికి కూడా సౌకర్యం లేకుండా పోయింది. అలాగే మూత్రశాలలు లేక మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఎంఆర్సి, ఐకెపి ఇలా సామూహిక భవనాలు ఒకచోట ఉన్నప్పటికీ చుట్టూ ప్రహరీ గోడ లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి గతంలో పలుమార్లు సమావేశాల్లో నిర్మించాలన్న ప్రతిపాదన వచ్చినప్పటికీ జరగలేదు.

## ప్లాస్టిక్ వ్యర్థాలు.. పందుల స్వైరవిహారం..

**పంచాయతీరాజ్ సబ్ డివిజన్ పరిసరాలు పూర్తి అధ్వానంగా మారాయి. కార్యాలయం చుట్టూ ప్లాస్టిక్ వ్యర్థాలు పిచ్చి మొక్కలతో దుర్గంధంగా మారింది. దీంతో ముక్కుపుటాలు అదిరే దుర్వాసన వెదజల్లుతుంది. అంతేగాకుండా పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలకు ఓ పక్కన మటన్, చికెన్ షాపులు ఉండడంతో యథేచ్ఛగా వారు వ్యర్థాలు ప్లాస్టిక్ కవర్లు విచ్చలవిడిగా పడేస్తున్నారు. దీంతో ఆ వ్యర్థాల నుంచి కంపుకొడుతోంది.**

## పర్యవేక్షణ లోపంతోనే అపరిశుభ్రత

అధికారులు కేవలం తన పనులు ముగించుకొని వెళ్ళిపోతున్నారే గాని తమ కార్యాలయాల బాగోగులు మాత్రం పట్టించుకోవడం లేదు. పర్యవేక్షణ లోపంతోనే అపరిశుభ్రతతో తాండవిస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆదర్శంగా ఉండే కార్యాలయాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని కోరుతున్నారు.

---



**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను ఆదివారం సంగారెడ్డిలో బిఆర్ఎస్ నాయకులు చింతాసాయినాద్, ప్రేమానందం, విఠల్, మాజీ ఎంపీపీ గోవర్ధన్ తదితరులు కలిశారు**

**- సిరిన్యూస్, సంగారెడ్డి**

**మాజీ ఉమ్మెల్సీ సీనియర్ జర్నలిస్ట్ ఆర్. సత్యనారాయణచిత్రపటానికి పూలువేసి నివాళులర్పించిన సీనియర్ జర్నలిస్ట్ మల్లెపల్లి లక్ష్మయ్య. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో షాంరావు , డి అశోక్ పాల్గొన్నారు.**

**- సంగారెడ్డి, ( సిరి న్యూస్)**





# మల్లన్న నామస్మరణతో మార్మోగిన కొమురవెల్లి

**సిద్దిపేట, ఫిబ్రవరి 2 సిరి న్యూస్:** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి ఆదివారం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు మల్లన్నక్షేత్రానికి భారీగా తరలివస్తున్నారు. 3వ ఆదివారం స్వామి వారి నామస్మరణలతో మల్లన్న క్షేత్రం మార్మోగింది. ఆదివారం సందర్భంగా 30వేల మంది భక్తులు మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. శనివారం రాత్రి క్షేత్రానికి చేరుకున్న భక్తులు ఆదివారం వేకువజామున నిద్ర లేచి పవిత్ర స్నానం ఆచరించి స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్లలో గంటల పాటు వేచి ఉన్నారు. స్వామి వారి దర్శనం అనంతరం గంగరేగు చెట్టు వద్ద ముడుపులు, పట్నం, మరికొందరు తాము బస చేసిన గదుల వద్ద, మహామండపంలో పట్నాలు వేయించి మొక్కులు తీర్చుకున్నారు.అంతేకాకుండా మరికొందరు గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకోవడంతో పాటు కోరిన కోరికలు తీర్చాలని వేడుకున్నారు.

కొందరు భక్తులు అమ్మవార్లకు ఒడి బియ్యం, మల్లన్నకు అభిషేకం, అర్చన తదితర పూజలు నిర్వహించడంతో పాటు గుట్ట పై ఉన్న ఎల్లమ్మకు ఒడి బియ్యం పోసి బోనం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి సమస్యలు తలేత్తకుండా ఈవో కే.రామాంజ నేయులు, ఏఈవో బుద్ది శ్రీనివాస్, సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, పాలక మండలి సభ్యులు, సిబ్బంది,అర్చకులు, ఒగ్గు పూజారులు భక్తులకు సేవలందించారు.

# శ్రద్ధాంజలి



## కీ॥ శే॥ ఆర్. సత్యనారాయణ గారు

Ex. MLC, సీనియర్ జర్నలిస్ట్

జననం తేది : 06-08-1965 మరణం తేది : 26-01-2025

స్నేహశీలి, మృదుస్వభావి, నిగర్వి నిరాడంబరి, మంచితనానికి మారుపేరుగా నిలిచి...మా నుండి దూరమై నీ మధుర జ్ఞాపకాలు మా మదిలో ఇప్పటికి మెదులుతూనే ఉన్నాయి.

దశదినకర్మ తేది : 03-02-2025, సోమవారము, మ॥ 12.30 గం॥ లకు
స్థలం : గోకుల్ గార్డెన్ కన్వెన్షన్ హాల్, మల్కాపూర్, సంగారెడ్డి

భాదతప్తహృదయాలతో...

**ఉమ్మడి మెదక్ జిల్లా వార్త పూర్వ ఉద్యోగుల మిత్ర బృందం**

**సిరి డిజిటల్ దినపత్రిక యాజమాన్యం**



# ప్రజలను నట్టేట ముంచిన కాంగ్రెస్

- ఎన్నికలని కొత్త డ్రామాలు
- రైతు భరోసా టకీ టకీ లేదు.. టికీ టికీ లేదు
- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు
- కేసీఆర్ హయాంలో ఆలయాల అభివృద్ధికి పెద్దపీట
- శ్రీ ఎల్లమ్మ తల్లి కృపాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి
- తిమ్మాపూర్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సునీత రెడ్డి

**కౌడిపల్లి ఫిబ్రవరి 2( సిరి న్యూస్)** శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఆదివారం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిధులు హాజరయ్యారు .గౌడ సంఘం సభ్యులు అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .హరీష్ రావు సునీత లక్ష్మారెడ్డి లను గౌడ సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు .అనంతరం విలేకరులతో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే ఆలయాలకు పెద్దపీట వేశమని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల దశా దిశను మార్చామని అన్నారు. ప్రత్యేకంగా ఆలయాలకు నిధులు కేటాయించి ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యావత్ తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందన్నారు .రైతులను నట్టేట ముంచిందన్నారు. కరోనా కాలంలో రైతుబంధు విపత్కర పరిస్థితులను ఎదుర్కొని ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు రైతుబంధు చేసామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రేపు, మాపు అంటూ కాలం దాటవేస్తుందని ఎద్దేవా చేశారు. ఎన్నికల కోసం కొత్త నాటకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అడుతుందని జనవరి 26న రైతు ఖాతాల్లో రైతు భరోసా టాకీ టాకీ పడుతుందని ముఖ్యమంత్రి చెప్పినప్పటికీ నేటికీ టకీ లేదు టికీ లేదు అని ఎద్దేవా చేశారు. పథకాల అమలులో ఎన్నికలను అడ్డం పెట్టుకొని సరికొత్త డ్రామాలు లేవదీ స్తుందని ధ్వజమెత్తారు. పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల పక్షాన పోరాటాలు చేస్తోందని ఆయన హెచ్చరించారు ..ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్, మాజీ ఎంపీటీసీలు సారా స్వప్న కిషోర్ గౌడ్, శంకర్ గౌడ్ , అంజాగౌడ్ ,పెంట గౌడ్, సారా ప్రతాప్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ కుమార్, మాజీ సిడిసి చైర్మన్ దుర్గారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కవిత, మాజీ సర్పంచ్ ఎల్లం, సాయ గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ మన్సూర్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, నాయకులు మహిపాల్ రెడ్డి కొండల్ రెడ్డి కొండల్ రెడ్డి ,కిరణ్ గుప్తా బెస్త లక్ష్మణ్, అమర్ సింగ్ రాథోడ్, తిమ్మాపూర్ గ్రామ గౌడ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు, భక్తులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వయం ఉపాధిని పెంచుకోవాలి

- గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదగాలి
- ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని మరింతగా ఉపయోగించుకోవాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి
- మహిళా సంఘాల స్టాల్స్ ఏర్పాటు..పరిశీలించిన కలెక్టర్
- ఉత్పత్తుల మార్కెటింగ్‌కు తగినంత అవకాశాలను కల్పించాలని అధికారులకు సూచన



**సంగారెడ్డి, ఫిబ్రవరి 2 (సిరి న్యూస్ )** గ్రామీణ అభివృద్ధి సంస్థ మహిళా సాధికారత స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు కేంద్ర రాష్ట్రాలు చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా , గ్రామీణాభివృద్ధి ఉత్సవంలో భాగంగా రంగారెడ్డి జిల్లా కన్హ శాంతి వనం, ఆదిశక్తి మహా ఉత్సవ ధ్యాన కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ , మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన అమ్మక కేంద్రాలను ఏర్పాటు చేశారు. సంగారెడ్డి జిల్లా తరపున ఏర్పాటు చేసిన మూడు స్టాల్స్ (గుమ్మడిదల,అమీనాపూర్,కోహిర్) ప్రదర్శించడం జరిగింది. ఆదివారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు కాంతి,స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. కలెక్టర్ స్వయం సహాయక సంఘాల మహిళలు తయారీ ఉత్పత్తులు ను పరిశీలిస్తూ మహిళలతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సంగారెడ్డి జిల్లా నుండి ఏర్పాటు చేసిన స్టాల్స్ లో ఎక్కువగా మహిళలు ఆర్గానిక్ ఫుడ్స్, హస్తకళ ఉత్పత్తులు , సహజ సామాగ్రి వంటి అనేక ఉత్పత్తులను ప్రదర్శించారు. ఆరోగ్యకరమైన సాంప్రదాయ ఆహార ఉత్పత్తులు మిల్లెట్ ఫుడ్స్ , మట్టికుండలలో తయారైన సహజ పదార్థాలు ప్రదర్శన ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎస్ ఎస్ జి మహిళలు తయారుచేసిన ఉత్పత్తిని పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ మహిళలు స్వయం ఉపాధిని పెంచుకోవడానికి స్వయం సహాయక సంఘాలకు పెద్ద వేదిక లభించింది అన్నారు. ఈ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు తగినంత అవకాశాలను కల్పించాలి అని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని మరింతగా ఉపయోగించుకోవాలని మహిళలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంభందిత శాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు .

# చదువుల తల్లి పండుగ వసంత పంచమి

## సర్వోన్నత జ్ఞానదాయిని సరస్వతీ దేవి



విద్యకు అధిదేవత, జ్ఞానప్రదాయిని అయిన శ్రీ సరస్వతీదేవి జన్మదినంగా భావించి, స్మరించి, పూజించే రోజే వసంత పంచమి. యావద్భారతావనిలో ప్రజలంతా, ఆ తల్లి కటాక్షం కోసం పూజలు జరిపే పర్వదినమే వసంతపంచమి. వసంత పంచమిని మాఘ శుద్ధ పంచమి నాడు జరుపుతారు. దీనిని శ్రీ పంచమీ అని కూడా అంటారు. ఈరోజునే క్షీరసాగర మథన సమయంలో మహాలక్ష్మి ఆవిర్భవించిన కారణంగా మదన పంచమిగా కూడా పేర్కొంటారు. మాఘశుద్ధ పంచమి సరస్వతీదేవి జన్మించిన రోజు కనుకనే ఈ పండుగను మన దేశంలో విశేషంగా జరుపుకునే ఆచారం సనాతనంగా వస్తుంది. ఈ రోజు సరస్వతీ దేవికి పూజ చేయాలి. రతీ మన్మథులను పూజించి మహోత్సవం చేయాలని, దానాలు చేయాలని, ఇలా ఆచరించడం వలన మాధవుడు (వసంతుడు) సంతోషిస్తాడని నిర్ణయామృతం తెలుపుతుంది. అందువల్ల దీనిని "వసంతోత్సవము" అని కూడా అంటారు. "మాఘ శుద్ధ పంచమి నాడు వసంత ఋతువు ప్రారంభమౌతుంది. ఈరోజు శ్రీ విష్ణువును పూజించాలి. చైత్ర శుద్ధ పంచమి నాడు బ్రాహ్మణులకు సంతర్పణ చేయాలి" అని 'వ్రత చూడామణి' పేర్కొంటుంది.

### జ్ఞాన ప్రాప్తి కోసమే వాగ్దేవీ ఆరాధన..

శ్రీ సరస్వతిదేవి ని జ్ఞాన సరస్వతి దేవి గా బాసర దేవాలయంలో వసంత పంచమి విశిష్ట సరస్వతీ దేవిని మాఘపంచమి నాడు శ్రీపంచమి పేరిట ఆరాధిస్తారు. సర్వవిద్యలకూ ఆధారం వాగ్దేవే. కనుక చిన్నపెద్ద తేడాల్లేకుండా పుస్తకాలు, కలాలు అమ్మవారి దగ్గర పెట్టి ఈ రోజున భక్తితో ఆరాధిస్తారు. సంగీత నృత్యసాహిత్యాలకు కూడా ఈ దేవీయే మూలం. కనుక ఈ తల్లిని నృత్యకేళీగీతాదులతో స్తుతిస్తారు. ఈ శ్రీపంచమినే వసంత పంచమి అని మదన పంచమి అని అంటారు. ఈ తల్లిని జ్ఞానప్రాప్తి కోసం ఆరాధించమని 'బ్రహ్మవైవర్తపురాణం' చెబుతోంది. ఈ శ్రీపంచమినాడు సరస్వతిని ఆరాధించే విధివిధానాలను నారదునకు శ్రీమన్నారాయణుడు వివరించినట్లు 'దేవీ భాగవతం' వివరిస్తోంది. మాఘ మాసం శిశిర ఋతువులో వసంతుని స్వాగత చిహ్నంగా ఈ పంచమిని భావిస్తారు. ఋతురాజు వసంతుడు కనుక వసంతుని, ప్రేమను కలిగించేవాడు మదనుడు కనుక మదనుణ్ణి, అనురాగ వల్లి అయిన రతీదేవిని ఆరాధన చేయటం కూడా శ్రీపంచమినాడే జరుగుతుంది. వీరి ముగ్గురిని పూజించడం వల్ల వ్యక్తుల మధ్య ప్రేమాభిమానాలు కలుగుతాయి. దానివల్ల జ్ఞాన ప్రవాహాలు ఏర్పడుతాయి. ఇక అమ్మ దగ్గర అక్షరాభ్యాసం చేయస్తే పిల్లలు జ్ఞానవంతులు అవుతారు. సరస్వతి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. అమ్మ కరుణతో సద్బుద్ధిని కూడా పొందుతారు. మేధ, ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే శారదాదేవి. అందుకే ఈ దేవిని 'శివానుజ' అని పిలుస్తారు. శరన్నవరాత్రులల్లో మూలా నక్షత్రం రోజున సరస్వతీ రూపంలో దుర్గాదేవిని ఆరాధించినప్పటికీ మాఘ మాసంలో పంచమి తిథినాడు సరస్వతీదేవికి ప్రత్యేక ఆరాధనలు విశేష పూజలు చేస్తారు.

''చంద్రికా చంద్రవదనా తీవ్రా మహాభద్రా మహాబలా భోగదా భారతీ భామా గోవిందా గోమతీ శివా'' అని ప్రతిరోజూ గాని, పంచమినాడు సప్తమి తిథులలో గాని, సరస్వతీ జన్మనక్షత్రం రోజు గాని పూజించిన వారికి ఆ తల్లి కరుణాకటాక్షాలు పుష్కలంగా లభిస్తాయని సనాతనులు నమ్ముతారు.

### అమ్మ దయ వుంటే అన్నీ ఉన్నట్లే..

అహింసకు అధినాయిక సరస్వతిదేవి. సరః అంటే కాంతి. కాంతినిచ్చేది కనుక సరస్వతి అయింది. అజ్ఞాన తిమిరాంధకారాన్ని దూరం చేసి విజ్ఞాన కాంతికిరణ పుంజాన్ని వెదజల్లే దేవత సరస్వతీ దేవి. ఈ అహింసామూర్తి తెల్లని పద్మంలో ఆసీనురాలై వీణ, పుస్తకం, జపమాల, అభయ ముద్రలను ధరించి ఉంటుంది. అహింసామూర్తి కనుకనే ఈ తల్లి చేతిలో ఎటువంటి ఆయుధాలు ఉండవు. జ్ఞానకాంతిని పొందినవారికి ఆయుధాల అవసరం ఏమీ వుండదు కదా! ఈ తల్లిని తెల్లని పూవులతోను,శ్వేత వస్త్రాలతోను, శ్రీగంధంతోను, అలంకరిస్తారు. పచ్చని వస్త్రాలను లేక తెల్లని వస్త్రాలను ధరించి తెల్లని పూలతో అర్చనాదులు చేసి క్షీరాన్నాన్ని, నేతితోకూడిన వంటలను, నారికేళము, అరటిపండ్లను చెరకును నివేదన చేస్తారు. ఆ తల్లి చల్లని చూపులలో అపార విజ్ఞాన రాశిని పొందవచ్చు.వ్యాసవాల్మీకాదులు కూడా ఈ తల్లి అనుగ్రహంతోనే వేదవిభజన చేయడం, పురాణాలు,గ్రంథాలు,కావ్యాలు రచించగలిగారని అంటారు. అశ్వలాయనుడు, జగద్గురు ఆదిశంకరాచార్యులు కూడా ఈ తల్లిని ఆరాధించారని తెలుస్తుంది. ఎవరేమన్నా అమ్మ దయ వుంటే అన్నీ ఉన్నట్లే కదా!

# లోన్ యాప్‌లో అప్పు...
# మీ ప్రాణాలకు ముప్పు

- సైబర్ నేరగాల పట్ల తస్మాత్ జాగ్రత్త
- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి 02(సిరి న్యూస్): సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వారు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని ముఖ్యంగా అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టద్దని, సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోవద్దన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మవద్దని అది సైబర్ మోసం అని గ్రహించాలని సూచించారు. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు, ఫోటోలతో పాటు వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారని తర్వాత తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు బయపడి క్షణికావేశాలకు పోవద్దని వెంటనే 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్‌ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి. సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సాప్ లో కానీ, ఇంస్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటో లను న్యూడ్ ఫోటోలుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తామని, వాటిని యూట్యూబ్ లో అప్లోడ్ చేస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడుతారని అందుకు బయపడవద్దని తెలిపారు. అంతేకాకుండా పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారన్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రజలు జాగ్రత్తగా ఉండి తోటి వారిని సైబర్ నేరాల బారిన పడకుండా వారికి అవగాహన కల్పించండి అని జిల్లా ప్రజలను ఎస్పీ కోరారు.

## గడ్డం సత్యనారాయణకు
## పదవీ విరమణ సన్మానం



శివంపేట్ ఫిబ్రవరి 2 (సిరి న్యూస్ ): శివంపేట్ మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన బిసి రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ప్రభుత్వ అటవీ శాఖ అధికారిగా సేవలందించి పదవి విరమణ చేసిన గడ్డం సత్యనారాయణ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాలల హక్కుల సాధన సమితి బొమ్మల మైసయ్య బిజిఆర్ అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు . బి జి ఆర్ యువసేన యువ కిరీటం బండారి సాయి కిరణ్, బండారి అంజనేయులు, గుర్రాల భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాలాగా..
## కూలీ బీమా ప్రవేశపెట్టాలి



గజ్వేల్ ఫిబ్రవరి 02(సిరి న్యూస్) : ఉపాధి హమీ కూలీలు, భూమి కలిగిన వ్యవసాయ కూలీలకు ఇచ్చే రైతు బీమాలాగా ఉపాధి కూలీకి వెళ్లేవారికి కూడా కూలీ భీమా ప్రవేశపెట్టాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు డిమాండ్ చేశారు. ఆదివారం రోజు గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామంలో ఉపాధి హమీ కూలీల దినోత్సవం సందర్భంగా ఉపాధి హమీ కూలీల దినోత్సవ వారోత్సవాలను ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనికి వెళ్ళే వారికి సంఖ్యాపరంగా చూసుకుంటే 3లక్షల కోట్లు అవసరమైతే 2024-25 బడ్జెట్ లో కేటాయించిన మాదిరిగానే 2025???26 బడ్జెట్‌లో 86 కోట్లు మించి పెంచకపోవటం అన్యాయం అన్నారు. కూలీల పట్ల కేంద్రం వివక్ష చూపుతూ ప్రతి కూలీ కుటుంబానికి 100 రోజుల పనిదినాలకు గాను కేవలం 41 రోజులు మాత్రమే కల్పిస్తూ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నరన్నారు. కూలీలకు ప్రస్తుతం అమలు చేస్తున్న రెండు లక్షల ప్రమాద బీమాను 10 లక్షలకు పెంచాలని, ఉపాధి హమీ కూలీకి దినసరి వేతనం రూ.600 ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పని కల్పించలేని పరిస్థితిలో కూలీలకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, ఉపాధి హమీ కార్డులను తొలగించకుండా ఉపాధి హమీని హక్కుగా అమలు చేసి కూలీ పనిదినాలను 100 నుండి 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ డివిజన్ కార్యదర్శి మాసన్ పల్లి మైసయ్య, మండల సహాయ కార్యదర్శి జితేందర్, ఉపాధి హమీ కూలీలు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ మఠం వీణ భిక్షపతి కూతురు జాహ్నవి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి, మరియు జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, వారితోపాటు ఖేడ్,మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ తదితరులు ఉన్నారు.

నారాయణఖేడ్, (సిరి న్యూస్)

## నాపైన ఎన్ని విమర్శలు
## చేసినా లెక్క చెయ్యను..

- మందకృష్ణ మాలలకు వ్యతిరేకంగా కాదు..
- మోడీకి వ్యతిరేకంగా డప్పుకొట్టాలి : ఎమ్మెల్యే వివేక్



సంగారెడ్డి, ఫిబ్రవరి 2 సిరి న్యూస్: తనపై ఎన్ని విమర్శలు చేసినా లెక్క చేయనన్నారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. సంగారెడ్డిలో రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం ప్రథమ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు వివేక్ వెంకటస్వామి. సోషల్ మీడియాలో వచ్చే ప్రచారం అంతా ఫేక్ అని అన్నారు. మాలలపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. తామెప్పుడూ వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు ఎమ్మెల్యే వివేక్. మాలల ఐక్యత, సంఖ్య చూపించుకునేందుకే సభలు పెట్టామని చెప్పారు. మాలల ఆత్మగౌరవం కోసమే సభలు పెట్టాం కానీ..మాదిగ గురించి కాదని చెప్పారు. మాలలకు దక్కాల్సిన గౌరవం దక్కడం లేదన్నారు . బీజేపీ నేతలు వాళ్ల పార్టీలో పనులు చూసుకుంటే మంచిదని సూచించారు. అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించినపుడు మాల మాదిగ లేదన్నారు వివేక్. సుప్రీం కోర్టు తీర్పును ఎవ్వరూ సరిగ్గాఅర్థం చేసుకోలేదన్నారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. మాలలకు సంబంధించిన ఏ సభకైనా భారీ సంఖ్యలో తరలి రావాలి. మాల జాతిని కాపాడుకుందాం..మన హక్కుల కోసం పోరాడుదాం. నేను ఏ కార్యక్రమానికి వెళ్లినా మాలలను అవమానిస్తున్నారు. నాపై ఎన్ని విమర్శలు చేసినా నేను కేర్ చేయను. 540 పేజీల ఆర్డర్ లో సుప్రీం కోర్టు తీర్పును ఎంతమంది చదివారు.. సుప్రీం తీర్పు ఉద్యోగులకు వ్యతిరేకంగా ఉంది. మంద కృష్ణ మాదిగలను మభ్య పెడుతున్నారు. మందకృష్ణ మాదిగ బీజేపీలో కలిసిపోయారు. మాలకు వ్యతిరేకంగా కాదు..బీజేపీకి వ్యతిరేకంగా డప్పు కొట్టాలి. మాలలు ఐక్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలం. డిసెంబర్ 1న మాలల సింహగర్జన విజయవంతం చేశారు. దళితులపై 3 వేల ఏండ్ల నుంచి కుల వివక్ష ఉంది. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలి.రూ. 50 లక్షల కోట్ల బడ్జెట్ లో కేవలం 14 వేలకోట్లే దళితులకు కేటాయించారు. కేసీఆర్ కూడా బడ్జెట్ లో ఎస్సీలకు నిధులు పెడతామని మాట తప్పారు. ఎస్సీ డెవలప్ మెంట్ కోసం కేంద్ర రాష్ట్రాలు సహకరించట్లేదు అని ఎమ్మెల్యే వివేక్ అన్నారు.సీనియర్ జర్నలిస్టు మల్లెపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ మోడీకి గత ఎన్నికల్లో దళితవాదులు, అంబేద్కర్ వాదులు బిజెపికి ఓటు వేయలేదు. అందుకే అంబేద్కర్ వాదుల మధ్య గొడవ పెట్టేందుకు వర్గీకరణ తెరమీదకు తెచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బక్కన్న, కోశాధికారి మొగులయ్య, సలహాదారు అనంతయ్య, ప్రధాన కార్యదర్శి బి రాజు, విజయరామరావు, అనంతరావు, సీనియర్ నాయకులు నాగయ్య, మాలమహానాడు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అధ్యక్షులు, జనార్ధన్, ఉపాధ్యక్షుడు పుండరీకం, ఈసీ మెంబర్స్ ఉషా కాంత్, అంతర్ రామ్ పాల్గొన్నారు. మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు అశోక్ పాల్గొన్నారు .



# అందుబాటులో ఉండాలి.. రోగులకు సేవలందించాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్..
- రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ




రామయంపేట ఫిబ్రవరి 2 (సిరి న్యూస్): వైద్యులు అందుబాటులో ఉండాలని, రోగులకు సేవలందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. రామాయంపేట సి.హెచ్ .సీ, ను కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలోని మందులు అందించే గది, రక్తపరీక్షలు చేసే ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూం ను, పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు మెరుగైన చికిత్స అందించాలని, వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని,, ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఔషధ నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు శుచికరమైన బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారుఅనంతరం కలెక్టర్ మాట్లాడారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.



## ఏడుపాయల దుర్గ మాతను దర్శించుకున్న ఖేడ్ ఎమ్మెల్యే

నారాయణఖేడ్ ఫిబ్రవరి 2 (సిరి న్యూస్): మెదక్ నియోజకవర్గంలోని ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వనదుర్గ భవాని మాత ను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ ఎంపీపీ, జీవుల నాయక్, రామ్ రెడ్డి ఉన్నారు.

## కొమురవెల్లిలో భక్తుల రద్దీ



సిద్దిపేట, ఫిబ్రవరి 2 సిరి న్యూస్: కొమురవెల్లిలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వసంత పంచమి, రథ సప్తమి సందర్భంగా శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. స్వామివారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## రైల్వే ప్రాజెక్టుల సాధనకు ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలి



సంగారెడ్డి, ఫిబ్రవరి 2 ( సిరి న్యూస్ ): బడ్జెట్ లో తెలంగాణ కు కొత్త రైల్వే ప్రాజెక్టు లు, లైన్ లు లేక పోవడం పై ఎంపిలు ఆలోచన చేయాలని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర అన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన 2025 బడ్జెట్లో తెలంగాణకు కొత్త రైల్వే ప్రాజెక్టులు, లైన్లు లేకపోవడం, అదే విధంగా పటాన్చెరు నుండి సంగారెడ్డి మీదుగా మెదక్ వరకు రెండు దశాబ్దాలకుపైగా ఇక్కడి ప్రజలు చేస్తున్న డిమాండ్ ను కేంద్ర ప్రభుత్వం పట్టించు కోకపోవడం మరో సారి ఈ బడ్జెట్ లో తెలంగాణ కు ముఖ్యంగా సంగారెడ్డి ,మెదక్ జిల్లాల ప్రజలకు నిరాశ మిగిల్చిందని. ఇప్పటి కైనా తెలంగాణ కు చెందిన ఎంపీ లు పార్టీ లకు అతీతంగా కేంద్రం నుండి రైల్వే, ఇతర ప్రాజెక్టు ల అభివృద్ధి కోసం కేంద్రం నుండి నిధులు వచ్చేలా దీర్ఘ కాలిక పోరాటం పార్టీలకు అతీతంగా చేయాలని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ లో పెండింగ్ లో ఉన్న రైల్వే లైన్ ల సాధనకు, ఆర్ ఆర్ ఆర్ తో పాటు నిమ్జ్ లాంటి ప్రాజెక్టు లు తొందరగా పూర్తి చేయడానికి కేంద్రం నుండి నిధులు రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీల ఎం పి ల తో కలసి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తెలంగాణ అభివృద్ధి కోసం వచ్చేలా కృషి చేయాలన్నారు.



## మిషన్ భగీరథ పైపులు దగ్ధం

సంగారెడ్డి, ఫిబ్రవరి 2 సిరి న్యూస్: సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుధేరా శివారులో మిషన్ భగీరథ పైపులు దగ్ధమయ్యాయి. ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు గడ్డికి మంటలు అంటించడంతో అక్కడ నిల్వచేసిన పైపులకు మంటలు అంటుకున్నాయి. స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించిన అదుపులోకి రాకపోవడంతో సదాశివపేట అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్నిమాపక శకటం ఘటన స్థలానికి చేరుకొని.. సిబ్బంది మంటలను ఆర్పివేశారు. రూ. లక్షల్లో నష్టం జరిగినట్లు మిషన్ భగీరథ సిబ్బంది పేర్కొన్నారు.

## వార్డులో పర్యటించిన మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు

అందోల్, ఫిబ్రవరి 2 సిరి న్యూస్ : అందోల్జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న 17వ వార్డ్ మాజీ కౌన్సిలర్ చిట్టి బాబు ఆదివారం వార్డులో వార్డులో పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదవిలో లేకపోయినా ప్రజల్లో ఉంటానని తెలిపారు.





## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

రామాయంపేట ఫిబ్రవరి 2 (సిరి న్యూస్) మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేలు గౌడ్ సమ క్షంలో ఆదివారం రామాయంపేట, నిజాంపేట మండలం చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. . కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో రామాయంపేట మాజీ జెడ్పీటీసీ, మాజీ ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి తో పాటు, మాజీ కౌన్సిలర్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజవాడ నాగరాజు ఉన్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.





## రెజ్లింగ్ కోచ్‌లకు సన్మానం

నారాయణఖేడ్: జనవరి 2 (సిరి న్యూస్) : పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రం నుండి మారుమూల ప్రాంతమైన నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన రెజ్లింగ్ కోచ్ గా ఇద్దరు ఎన్నికయ్యారు. అందులో యం.గణేష్.పి.డి జెడ్ పి హెచ్ ఎస్ తుర్కపల్లి. బాణోత్ బాబులు. తెలంగాణ రాష్ట్రం తరపున అవకాశం వచ్చిన సందర్భంగా వారికి ఆదివారం శాలువాతో నారాయణఖేడ్, ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవ రెడ్డి సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో గుండె రావు పాటిల్,మాజీ సర్పంచ్ శంకర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.





## వన దుర్గ భవాని మాతను దర్శించుకున్న

# సివిల్ సర్వీసెస్ అధికారులు

పాపన్నపేట ఫిబ్రవరి 2 సిరి న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వన దుర్గ భవాని మాత అమ్మవారిని ఆదివారం రోజు పలువురు ఐఏఎస్ అధికారులు తెలంగాణ ప్రభుత్వం, పీఆర్ సెక్రటరీ, గిరిజన సంక్షేమం డాక్టర్ ఏ శరత్,హైదరాబాద్ కె మేఘనాథ్ ఆదాయపు పన్ను కమిషనర్, చౌహాన్ ఐఆర్ఎస్, కె అనురాధ చౌహాన్, జాయింట్ కమీషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్, ముంబై డాక్టర్ పి సుధాకర్ నాయక్ ఐఆర్ఎస్, మెదక్ జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డిలు వనదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు అనంతరం వారు ఆలయ గర్భగుడిలో అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఆలయ సిబ్బంది వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

## ఘనంగా ఆంజనేయుని

# విగ్రహ ప్రతిష్ఠ





సదాశివపేట, ఫిబ్రవరి 2 సిరి న్యూస్: సదాశివపేట మండలం ఎల్లారం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ, శిఖర ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి సుప్రీం కోర్టు ప్రముఖ న్యాయవాది, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మనభీన్ ఫౌండేషన్ చైర్మన్ ఎం ఏ ముఖీమ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆత్మకూరు నాగేష్, మాజీ కౌన్సిలర్ ఇలియాజ్ షరీఫ్, సింధోల్ వినోద్ కుమార్ మన భీన్ ఫౌండేషన్ సదాశివపేట అధ్యక్షులు పాల్గొని ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మన భీన్ ఫౌండేషన్ చైర్మన్ ముఖీమ్ మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో సస్యశ్యామలంగా ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని ఆ దేవుని ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మన భీన్ ఫౌండేషన్ సభ్యులు మునిపల్లి రమేష్ పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో మార్కండేయ జయంతి వేడుకలు



గుమ్మడిదల, ఫిబ్రవరి 2 సిరి న్యూస్: గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహర్షి మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మహర్షి మార్కండేయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహర్షి మార్కండేయ ముని జీవితం, వారి తపస్సు, ప్రజలకు అందించిన ఆధ్యాత్మిక సందేశాలు గురించి ప్రస్తావించారు. సమాజంలో సానుకూల మార్పులకు సంస్కృతిని, ధార్మికతను పాటించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. పద్మశాలి సం ఘం అధ్యక్షులు మేకల యాదగిరి, డాక్టర్ ఆనంద్, కత్తుల రమేష్, చిలుక శ్రీనివాస్, కంది రాము, మేకల రవీందర్, నాగభూషణం, సత్యం, సత్యనారాయణ, పద్మ, జ్యోతి ,లక్ష్మి సభ్యులు, పద్మశాలి పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఆత్మీయ సమ్మేళనం

సదాశివపేట, ఫిబ్రవరి 2 (సిరి న్యూస్): సదాశివపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు గ్రామంలోని 2004-2005 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నాడు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని తమ అనుభూతులను పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు నర్సింలు, నాగభూషణం, రమాదేవి, వెంకటపద్మ ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది, పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయులు తమ ఆశీర్వాదాలు అందించారు. పూర్వ విద్యార్థినీ విద్యార్థులు ఒకరికొకరి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

గజ్వేల్, ఫిబ్రవరి 02(సిరి న్యూస్): సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ 320 డీ రీజియన్ సమావేశం ఏర్పాటు చేశారు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన లయన్స్ క్లబ్ సభ్యులకు సన్మానం చేశారు అలాగే వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వారిని ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపిక అందజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్ సి రాజమౌళి, డిస్టిక్ 320 డీ గవర్నర్ నగేష్ పంపాటి, లయన్స్ క్లబ్ ప్రముఖులు మాట్లాడుతూ, లయన్ గోలి సంతోష్ సేవలు అభినందనీయమని, వ్యాపారంలో రాణిస్తూ సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రీజియన్ చైర్మన్ గా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రీజియన్ సమావేశం ఘనంగా నిర్వహించడం అభినందనీయమని సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని లయన్స్ క్లబ్ సభ్యులను



అభినందించారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు,పుర ప్రముఖులు,మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి హరీష్ రావును

# కలిసిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల, ఫిబ్రవరి 2 సిరి న్యూస్ : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికలు, ప్రజా సమస్యలు, అభివృద్ధి ప్రణాళికలు తదితర అంశా లపై విశ్లేషణ చేశారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి జరుగుతున్న కృషిని వివరించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భోజ్ రెడ్డి సంతోష్ రెడ్డి కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచెయ్యి

హత్నూర్ ఫిబ్రవరి 2 సిరి న్యూస్: కేంద్రం 50,65,345 లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికి తెలంగాణ కు మొండిచెయ్యి చూపిందని టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఏ. హకీమ్ హకీం మండిపడ్డారు. దౌల్తాబాద్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణకు విభజన చట్టంలో రావలసిన నిధులు బయ్యారం స్టీల్ ప్లాంట్ హైదరాబాద్ నాగపూర్ కారిడార్, లెదర్ పార్క్, మెట్రో రైలు రెండో దశ నిధుల కేటాయింపు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హోదా ప్రత్యేక నిధుల కేటాయింపులో వివక్ష చూపిందని మండిపడ్డారు. తెలంగాణ నుండి బిజెపికి చెందిన ఎనిమిది మంది ఎంపిలు ఇద్దరు మంత్రులు ఉండి కుడా తెలంగాణ నిధులు రాబట్టడంలో విపలమయ్యారని అన్నారు. దీనికి నిరసనగా పీసీసీ ఆదేశానుసరం సోమవారం నాడు అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు . ఈ కార్యక్రమంలో



ప్రసాద్,మొహమ్మద్ రఫీక్,తదితరులు పాల్గొంటున్నారు.



## కానుకుంట రోడ్డుకు మోక్షమెప్పుడో?

- గుంతల రోడ్డుతో ప్రమాదాలు
- అర్ధాంతరంగా ఆగిపోయిన పనులు



గుమ్మడిదల /సిరి న్యూస్ : గుమ్మడిదల మండలంలోని కానుకుంట రోడ్డు పరిస్థితి దారుణంగా మారింది. గుమ్మడిదల నుండి కానుకుంట వరకు ఆరు కిలోమీటర్ల దూరం గుంతలు ఏర్పడడం మూలాన ప్రయాణం సాగించాలంటే ఇబ్బందికరంగా మారింది. రోడ్డు వెడల్పు లో భాగంగా రోడ్డు పక్కకు గుంతలను తీసి చదును చేసి వదిలేశారు. నిత్యం ఈ రోడ్డు జనాలతో రద్దీగా ఉంటుంది. కానుకుంట గ్రామం తో పాటు అనంతారం, రామిరెడ్డి బావి, వీరారెడ్డిపల్లి, నవాపేట్, గోమారం తదితర గ్రామాలను పోవడానికి ఈరోడే ఉపయోగకరంగా ఉంటుంది. అదేవిధంగా పక్క జిల్లా అయినా మేడ్చల్ పోవాలంటే ఈరోడే అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. ఈ సీజన్లో సికింద్రాపూర్ జాతర ప్రతి ఆదివారం జరుగుతుంది ఈ జాతరకు భక్తులు దూర ప్రాంతాల నుండి వస్తారు ఈ రోడ్డు గుండా పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**తారు రోడ్డుపై మట్టి..**

కానుకుంట తారు రోడ్డుపై గుంతలు పడిన చోటల్లా మట్టిని పోసి గుంతలను గుడిపినారు ఆ మట్టి వాహనాలు పోయినాకొద్దీ పోవడంతో తిరిగి గుంతలు ఏర్పడుతున్నాయి. రాత్రివేళ ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి వస్తుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్ రావాలన్న ఇబ్బంది ఏర్పడాల్సిన పరిస్థితి వస్తుంది.



## వాలీబాల్ క్రీడాకారునికి ఆర్థిక సహాయం

శివంపేట్ ఫిబ్రవరి 2 ( సిరి న్యూస్): శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామానికి చెందిన గుణగారి రాములు కుమారుడు గుణ గారి తారక్ నేషనల్ వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడంతో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తికనపర చాలని క్రీడల వల్ల మనోధైర్యంతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా వస్తాయని అన్నారు. యువతను ప్రోత్సహించాలని ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వారాల గణేష్, గౌరీశంకర్, ప్రభు లింగం గౌడ్, వజ్జ శీను, మల్లేష్ యాదవ్, మైనార్టీ యువ నాయకుడు షేక్ అలీ శేషని, ఆంజనేయులు, లస్కర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పుల, వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



అందోల్, ఫిబ్రవరి 2 సిరి న్యూస్ : జోగిపేట పట్టణంలో 7వ తేదీన హైదరాబాదులో జరిగే ఏబిసిడి వర్గీకరణ తప్పకుండా చేయాలని గవర్నమెంట్ పైనా వత్తిడి తీసుకురావాలని ఆలోచనతో కార్యక్రమం విజయవంతం చేయాలని ఆదివారం 15 గ్రామాల నుండి జోగిపేటలో డప్పు చప్పులతో 500మంది తో భారీగా ర్యాలీ నిర్వహించారు , జోగిపేటలో ఎన్టీఆర్ స్టేడియం నుండి బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూనమాల వేసి క్లాక్ టవర్ మీదుగా భారీ ర్యాలీ తో విజయవంతం జరిగింది, ఈ కార్యక్రమం లో మాదిగ జిల్లా నాయకులు పల్లె సంజీవయ్య, కాషాపాక ఇమ్మయ్య, పొట్టిగాళ్ల మోహన్, డకూరి సంజీవయ్య, అర్జునాయ్య, కాదిరాబాదు రమేష్, ఈ కార్యక్రమం లో మాదిగ కుల నాయకులు పాల్గొని విజయవంతంగా పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

పెద్ద శంకరంపేట, (సిరి న్యూస్): పెద్ద శంకరంపేట మండల మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం పెద్ద శంకరంపేటలో ఎన్నుకున్నారు. మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులుగా బుగుడాల సాయిలు, ఉపాధ్యక్షులుగా గంగన్న గారి సుభాష్, కార్యదర్శిగా రాధాకృష్ణ కోశాధికారిగా రాయిని రాములు, సంయుక్త కార్యదర్శిగా ఎల్లయ్య, పలువురిని కార్యవర్గ సభ్యులుగా



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల మున్నూరు కాపు సంఘం బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేటలో పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు



పెద్దశంకరంపేట,(సిరి న్యూస్): పెద్దశంకరంపేటలోని ప్రియాంక కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయం ఆలయానికి ఆదివారం సాయంత్రం ఘనంగా మహిళలు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకొని భాజా భజంత్రీలతో కాలనీలో ఊరేగింపుగా వచ్చి నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు. పలువురు మహిళలు భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం, తదితర సామాగ్రిని సమర్పించారు. అమ్మవారికి ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి అద్దాల పంపిణీ

మనోహరాబాద్ , ఫిబ్రవరి 2 సిరి న్యూస్: మండలంలోని జీడిపల్లి గ్రామంలో ఆదివారం లబ్ధిదారులకు ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గత నెల 26న గ్రామానికి చెందిన దోమకొండ వెంకటరమణ, అనిత దంపతుల కుటుంబ సభ్యులైన అనంత రాములు, విజయ ప్రసాద్ జ్ఞాపకార్థం తో వారితోపాటు మేడ్చల్ కు చెందిన ఆదిత్య ఆసుపత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో ప్రత్యేకంగా పలువురికి కంటి పరీక్ష నిర్వహించారు. వివిధ కారణాలవల్ల కంటి అద్దాలు అవసరం ఉన్నదున ప్రత్యేకంగా తయారు చేసిన కంటి అద్దాలను దాదాపు 100 మంది పైగా కంటి అద్దాలను ఉచితంగా వెంకటరమణ దగ్గరుండి పంపిణీ చేశారు.

# గౌడ సంఘం సమస్యలను పరిష్కరిస్తా

• చంద్రం కృష్ణా గౌడ్

కౌడిపల్లి ఫిబ్రవరి 2( సిరి న్యూస్): గౌడన్నల కోసం అహర్నిశలు పోరాడుతానని, వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నావంతు సహాయ సహకారాలు అందిస్తానని గౌడ జన హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణా గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన రాష్ట్ర క్యాలెండర్ ఆవిష్కరణకు ఆయన హాజురయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు యెలికట్టి విజయ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రం దుర్గా గౌడ్ హాజరయ్యారు. నూతనంగా ఎన్నుకోబడ్డ జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ ని శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కృష్ణగౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంతపెద్ద బరువు బాధ్యతలు అప్పగించి నన్ను ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షుడు పదవి కట్టబెట్టి నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అంతేకాకుండా ఎల్లవేళలా సంఘానికి సేవకున్నిలా పనిచేస్తానని ఈ సందర్భంగా అన్నారు.



ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా గౌడ్, కౌడిపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షులు పుండ రీకం, పాపన్నపేట మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ గౌడ్, మహేష్ గౌడ్, ఓ రమేష్ గౌడ్ , మనేపల్లీ సిద్ధి రాములు గౌడ్,దేవులపల్లి చంద్రం గౌడ్, లచ్చా గౌడ్ , నర్సాపూర్ మండల అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ , మదాస్ కిష్టగౌడ్, జిల్లా లోని ఆయామండలాల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి యువతి వివాహానికి సహకారం

శివంపేట్ ఫిబ్రవరి 2 (సిరి న్యూస్): శివంపేట మండల కేంద్రంలోని శభాష్ పల్లి గ్రామానికి చెందిన పేదింటి యువతి గుండె భవాని పెళ్లికి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్త శభాష్ పల్లికాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకుల ద్వారా పుస్తె, మెట్టెలు అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ, అయ్యగారి యాదగిరి, అయ్యగారి ప్రశాంత్ , అయ్యగారి నర్సిములు, గంటా నర్సిములు, వినోద్ పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మళ్లీ మొండి చెయ్యి



మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి 02 (సిరి న్యూస్):

• యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్

కేంద్రం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిందని జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దయాకర్ ఆరోపించారు. మెట్రో లైన్ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే రెండో దశను చేపట్టాలని సీఎం ఆలోచన చేశారని మేరకు ప్రధానితో పాటు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కట్టర్ కు వినతి పత్రం సమర్పించామని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రలో భాగంగానే గత బడ్జెట్లో కంటే కనీసం ఒక్క రూపాయి కూడా పెంచకుండా కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించరని ఆరోపించారు. దేశవ్యాప్తంగా 740 జిల్లాలలోని 7,18,692 గ్రామాలకు గాను 14.5 కోట్ల ఉపాధి హామీ జాబు కార్డులు కలిగిన కుటుంబాలకు ఈ బడ్జెట్ వల్ల పనులు కల్పించలేక కూలీలు అర్ధకాలికి గురి కాక తప్పదు అన్నారు. ప్రతి కుటుంబానికి సంవత్సరంలో 100 రోజులపని దినాలకు కేవలం 41 రోజులు మాత్రమే కల్పించి ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం ఉల్లంఘిస్తూ ఎత్తివేతకు కుట్రలు చేస్తుందన్నారు. ఇట్టి బడ్జెట్ను సవరించి 3 లక్షల కోట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ కేవలం మన రాష్ట్రానికి 10వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేసారు. ప్రస్తుతం కూలీలకు అమలవుతున్న 2 లక్షల ప్రమాద బీమాను 10 లక్షలకు పెంచాలని రైతు బీమా లాగా కూలి బీమా పథకం అమలు ఈ సందర్బంగా కేంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# రామకోటి రామరాజుకు ఘన సన్మానం

• సన్మానించిన లయన్స్ క్లబ్ రీజీయన్ చైర్మన్ గోలి సంతోష్

గజ్వేల్ ఫిబ్రవరి 02(సిరి న్యూస్) : లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో గత కొన్ని సంవత్సరాల నుంచి విశేష సేవలు అందిస్తున్న వారిని ఆదివారం రోజు ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజును లైన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలు సంతోష్ గుప్తా ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక రంగంలో గత కొన్ని సంవత్సరాల నుంచి నిర్విరామంగా చేస్తున్న శ్రీరాముని సేవ అద్భుతం అని కొనియాడారు.చేస్తున్న సేవను గుర్తించి మమ్మల్ని ఇలా సభావేదికపై పిలిచి సన్మానం చేయడం అదృష్టంగా భావిస్తూ గోలి సంతోష్ కు ఋణపడి ఉంటానని రామకోటి రామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేశం గౌడ్, పరమేశ్వర్ చారి, ఎల్లం రాజు, పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం




సంగారెడ్డి, ఫిబ్రవరి 2 ( సిరి న్యూస్ ): పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సంగారెడ్డి మండలంలోని కల్పగూర్ లో ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి 1999 - 2000 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళన జరిగింది. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్నవారు గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ, ఇన్ని సంవత్సరాల తర్వాత మనం కలవడం ఇంకా సంతోషాన్ని ఇచ్చిందని, రాణి టీచర్ మాట్లాడుతూ, పదవ తరగతిలో విద్యార్థులు చేసిన పనులను గుర్తుకు చేసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలా కలుసుకోవడం, జీవితంలో మర్చిపోలేని అనుభూతి అని రాణి ఉపాధ్యాయురాలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్ మనోహర్, కృష్ణయ్య సంపత్, రాణి ఉపాధ్యాయురాలు, విద్యార్థులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. ప్రతి సంవత్సరం ఇలాగే కలుసుకొని అందరం ఆయురారోగ్యాలతో ఉంటూ భవిష్యత్ కార్యాచరణ విద్యార్థులకు ఒక పాటంగా మిగులుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# రెండు బైకులు ఢీ..

• ఓ వ్యక్తి దుర్మరణం..మరొకరికి గాయాలు..



రామాయంపేట,ఫిబ్రవరి 2 సిరి న్యూస్: ఎదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని ఓ వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన రామాయంపేట పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారంరామాయంపేట పట్టణానికి చెందిన పోచమ్మల స్వామి (55)బైక్ పై హైదరాబాద్ వైపు నుండి రామయంపేట వైపు వస్తుండగా, సంకాపూర్ గ్రామా నికి చెందిన పరుశురాముడు అనే వ్యక్తి అమాయంపేట నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్నాడు. మార్కెట్ కమిటీ సమీపంలోని వైష్ణవి పెట్రోల్ పంపు వద్ద ఒక్కసారిగా రెండు బైకులు ఢీకొన్నాయి. బైక్ పై నుండి ఎగిరిపడి రోడ్డుపై పడిన స్వామి అక్కడికక్కడే మృతిచెందగా, పరుశురాములుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రుడిని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించి, స్వామి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య వాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ముగిసిన సీపీఎం

• రాష్ట్ర మహాసభలు

సంగారెడ్డి, ఫిబ్రవరి 02 (సిరి న్యూస్) : సంగారెడ్డిలో జనవరి 25-28 తేదీల్లో జరిగిన సిపిఎం రాష్ట్ర నాలుగవ మహాసభలు దిగ్విజయంగా జరిగని, ఈ మహాసభల జయప్రదం కోసం వాలంటీర్స్ ఆహారాత్రులు కష్టపడి పనిచేశారని, వీరి సేవలు మరువలేనివి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. ఈరోజు సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్లో మహాసభల నిర్వహణలో భాగస్వామ్యం అయిన వాలంటీర్లకు కృతజ్ఞత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చుక్క రాములు హాజరై ప్రసంగించారు. సంగారెడ్డి జిల్లాలో సిపిఎం రాష్ట్ర మహాసభలు జయప్రదం కావడంలో జిల్లా ప్రజానీకం, కార్మికులు, కార్యకర్తలు మీడియా మిత్రులు, శ్రేయోభిలాషులు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించారనీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా పారిశ్రామిక కార్మికులు మహాసభలు జయప్రదం కోసం విరాళాలు అందించడంతో పాటు మహాసభల నిర్వహణలో ఆహారాత్రులు కష్టపడి పనిచేసి వాలంటీర్స్ సేవలు అందించరని, వారిసేవలు అమోగమని అన్నారూ. వాలంటీర్లు కమ్యూనిస్టు క్రమశిక్షణతో పని చేసినరాని అన్నారు. ప్రతినిధులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా సరైన వసతి ఏర్పాట్లు చేశారన్నారు.రాష్ట్ర మహాసభలు సంగారెడ్డిలో జరగడం శుభ పరిణామం భవిష్యత్తు పోరాటాలకు ఈ మహాసభలు వేదికయ్యాయని తెలిపారు. మహాసభలలో అనేక తరగతులకు సంబంధించిన సమస్యలపై తీర్మానాలు చేసిందన్నారు.నూతనంగా ఎన్నిక అయిన రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో రానున్న కాలంలో ప్రజా పోరాటాలకు శ్రీకారం చుడతామని ఈ పోరాటంలో ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్, రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.మల్లేశం, కే.రాజయ్య, జి.సాయిలు, ఏ.మాణిక్యం, జిల్లా కమిటీ సభ్యులు, పి.కృష్ణ జిల్లా నాయకులు పాండు రంగారెడ్డి, నరసింహారెడ్డి, యాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.